# మున్సిపాలిటీ చైర్మెన్ గా ఎన్నికైన శ్రీవీసారపు. ప్రగతి శ్రీపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగాకలిసి శాలువాతో సత్కరించి

**- మూడో వార్డు కౌన్సిలర్ పానుగోత్.రాములు**
**- కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**నమస్తే భారత్:-మరిపెడ**
మహబూబాబద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ చైర్మెన్ గా ఎన్నికైన శ్రీవీసారపు. ప్రగతి శ్రీపాల్ రెడ్డి ని 3 వ వార్డ్ కౌన్సిలర్ పానుగోత్.రాములు మరియు కార్యకర్తలు మర్యాదపూర్వకం గాకలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని ఆకాంక్షించారు. రానున్న కాలంలో పట్టణ అభివృద్ధితో పాటు ప్రజలకు సంక్షేమాన్ని కూడా సమపాళ్లలో అందించేలా కార్యచరణ రూపొందిస్తూ కలిసి ముందుకు సాగాలని గెలిపించిన మునిసిపాలిటీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మరిపెడ టౌన్ అధ్యక్షులు షేక్. తాజుద్దీన్. పానుగోతు రాములు నాయక్. బోర గంగయ్య. జినక ముత్తయ్య. జినక శ్రీను. యండి సజీద్. తగ్గురు శ్రీను. అనంతగిరి శ్రీను. అనంతగిరి రవి తదితరులు పాల్గొన్నారు.

# CC రోడ్డు పనులు ప్రారంభోత్సవం



**.నమస్తే భరత్,,,22=2=2026=నారాయణపేట జిల్లా..**
మక్తల్ నియోజకవర్గం: నర్వ మండలం శ్రీపూర్ గ్రామంలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ఆదేశాలతో ాజ సబ్ ప్లాన్ నిధులతో జజరోడ్డు పనులు ప్రారంభించిన నర్వ మండల కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శేఖర్ గారు, మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్,ూవీజ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి,ణజజజనరల్ సెక్రటరీ నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు శరణప్ప గారు, రాములు గౌడ్, కురుమూర్తి గౌడ్, కుర్మారెడ్డి గారు పాల్గొన్నారు

# వికేటీ సీజన్ -2 క్రికెట్ టోర్నమెంట్ విజేత-అశోక్ 11



**నమస్తే భారత్:టేకులపల్లి,ఫిబ్రవరి 22**
టేకులపల్లిమండలంలోని వెంకట్య తండా యూత్ ఆధ్వర్యంలో వికేటీ సీజన్ -2క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా అశోక్ 11 వర్సెస్ సంపత్ నగర్ టీం లు ఫైనల్ లో తలపడగ... అశోక్ 11టీం విజయం సాధించింది.... ఈ సందర్బంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని అన్నారు,గ్రామలలో క్రీడల పోటీలు నిర్వహించడం వల్ల యువతలో ఐక్యతతో పాటు నైపుణ్యతను కలిగిస్తాయని వారుఅన్నారు.ప్రధమ,ద్వితియ,బహు మతులు...ఇవ్వడం జరిగింది...ప్రధమ బహుమతి 20000 అశోక్ 11,ద్వితీయ బహుమతి 15000 సంపత్ నగర్ గెలుపుపొందిన టీమ్స్ కు అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వెంకట్య తండా యూత్,గ్రామ పెద్దలు,తదితరులుపాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి: పి.వై.ఎల్ డిమాండ్



**నమస్తే భారత్:టేకులపల్లి,ఫిబ్రవరి 22** ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యాశాఖ పక్కా చర్యలు చేపట్టాలని ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన పేర్కొన్న ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీరు,శుభ్రమైన మరుగుదొడ్లు,సరిపడా బెంచీలు,ఫ్యాన్లు మరియు అంతరాయం లేని విద్యుత్ సరఫరా ఉండాలి.ట్రాఫిక్,రవాణా ఇబ్బందుల దృష్ట్యా దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులను మానవతా దృక్పథంతో ఆలోచించి,ఒకటి రెండు నిమిషాలు ఆలస్యమైనా పరీక్షకు అనుమతించాలి.ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తూ,హాల్ టిక్కెట్లు ఆపుతున్న ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి.ఇన్విజిలేటర్ల విద్యార్హతలు,సర్వీస్ రిజిస్టర్లను బోర్డు అధికారులు తనిఖీ చేయాలి.అర్హత లేని వారిని విధులకు దూరంగా ఉంచి,నిష్పాక్షికంగా పరీక్షలు నిర్వహించాలి.ర్యాంకుల ఒత్తిడి తగ్గించి,సృజనాత్మక విద్యను ప్రోత్సహించేలా విద్యా విధానం ఉండాలని,పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని కోరారు.

# అనారోగ్య బాధితులకు వసుధ ఫౌండేషన్ చేయూత

**- రూ. 10 వేలు ఆర్థిక సాయం**




**పాలకొల్లు, (నమస్తే భారత్), ఫిబ్రవరి -22:**
పాలకొల్లు మండలంలో ఇద్దరు అనారోగ్య బాధితులకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక సాయం అందజేసింది. భగ్గేశ్వరం గ్రామానికి చెందిన వాసా శ్రీనివాసరావు (45), చింతపర్రు గ్రామానికి చెందిన పాలపర్తి సీతామహాలక్ష్మి (70) ఇద్దరూ కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్య ఖర్చులకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ఉండటంతో వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు మానవతా హృదయంతో స్పందించి వీరికి ఒక్కొక్కరికి రూ. 10వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. సంబంధిత చెక్కులను వసుద ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు ఆదివారం వీరికి అందజేశారు. కష్టకాలంలో ఉన్న తమకు ఆర్థిక సాయం అందజేసినందుకు బాధితులు , వారి కుటుంబ సభ్యులు, పలువురు గ్రామస్తులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రామరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టెముక్కల వెంకటేశ్వరరావు, బాధితుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కొమ్మనపల్లి తండ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాం



**నమస్తే భారత్ :-తొర్రూరు** కొమ్మనపల్లి తండా గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని గ్రామ సర్పంచ్ భూక్య స్వరూప నరేందర్ అన్నారు. ఆదివారం గ్రామపంచాయతీ పరిధిలో 10 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులకు స్థానికులతో కలిసి సర్పంచ్ స్వరూప నరేందర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతాయి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల సహకారంతో నిధులు మంజూరు చేయించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామంలో సమస్యలు లేకుండా అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాడియా మేఘ్య నాయక్,వార్డు సభ్యులు గుగులోత్ మంగీలాల్, పాడియా బాలాజీ,గుగులోతు జ్యోతి, స్థానికులు మహేందర్, మంగ్యా, అనిల్, దామ్లా, చందులాల్,బిచ్చ, రమేష్,భూక్య లక్ష్మి, తిరుపతి, రవి,జాదు, యాకూబ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనేపురం గ్రామంలోని దళిత కాలనీలో సవార్ లచ్చమ్మ పండుగ హాజరైనా

**ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్**



**నమస్తే భారత్ :-మరిపెడ** దళితుల ఆరాధ్యదైవం అయిన సవార్ లచ్చమ్మ ఆశీస్సులతోప్రజలంతా సుఖసంతోషాలతో కలకాలం వర్ధిల్లాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. ఆదివారం మరిపెడ మండలం ఆనేపురం గ్రామంలోని దళిత కాలనీలో సవార్ లచ్చమ్మ పండుగ వేడుకలకు డోర్నకల్ ఎమ్మెల్యే హాజరయ్యారు. అక్కడ కాలనీ వాసులతో కలిసి సవార్ లచ్చమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామచంద్రునాయక్ మాట్లాడుతూ సవార్ లచ్చమ్మ పండుగను కాలనీ వాసులందరు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ప్రభుత్వం దళితులకు అండుగా ఉంటు వారి అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ముందుగా దళితులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. రెండో దశలో మంజూరు అయ్యే ఇందిరమ్మ ఇళ్లను ముందుగా దళిత లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రాధాన్యత కల్పించాలన్నారు. సవార్ లచ్చమ్మ ఆలయ అభివృద్ధికి తన వంత సహకారం అందించనున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇక్కడి సర్పంచ్ మల్లికంటి వసుపతియాకన్న, మాజీ ఎంపీటీసీ మంద రమ్యరవి, మాజీ సర్పంచ్ దామెర్ల వీరన్న, కమిటీ సభ్యులు ఎమ్మార్పీఎస్ నాయకులు మంద వెంకన్న, డాక్టర్ వెంకన్న, కొండ బక్కయ్య, చిత్రాల చంద్రయ్య, పోలెపాక గురువయ్య, బకర వెంకన్న, డ్రైవర్ వెంకన్న. దామెర్ల వెంకన్న. కొమిరె నాగన్న, వీరన్న పాల్గొన్నారు.

# అభివృద్ధికి భవన నిర్మాణ కార్మికులు కృషి చేయాలి

**- మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ కుమార్**



**నమస్తే భారత్ :-తొర్రూరు** పట్టణ అభివృద్ధికి భవన నిర్మాణ కార్మిక యూనియన్ సంఘం కార్మికులు కృషి చేయాలని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ కోరారు. ఆదివారం నూతనంగా ఎన్నికైన తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ ను భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి అధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల సహకారంతో మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు సోమ హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి మార్క అరుణ్ కుమార్, కోశాధికారి బైన నవీన్, ఉపాధ్యక్షులు మొగిలి మల్లేశం, గౌరవ సలహాదారులు సోమ మల్లేష్, వేముల మురళి,బండి రాజబాబు, బైస సోమ నర్సయ్య, పెద్ది మధు పాల్గొన్నారు.

# ఇంతకీ ప్రజా ప్రతినిధులు ఎక్కడ..? త్రాగు నీటి ట్యాంక్‌ను శుభ్రం చేసిన యువకులు



**జైనూర్, ఫిబ్రవరి 22 :** మూగ జీవాల కోసం ఏర్పాటు చేసిన త్రాగు నీటి ట్యాంక్ మురికికూపంగా మారినా పట్టించుకునే ప్రజాప్రతినిధి కరువయ్యాడు. ప్రజా ప్రతినిధులు ఎక్కడున్నారని జైనూర్ మండల కర్ణంగూడలో యువకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం సహించబోమని ఆ గ్రామ యువత సేవభావంతో , మన్కుగూడ గ్రామపంచాయతీ పరిధిలోని కర్ణంగూడ గ్రామంలో పశువులు త్రాగే నీటి ట్యాంక్ తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని.. చాలా రోజులుగా ట్యాంక్‌లో చెత్త చెదారం పేరుకుపోయి, నీరు పూర్తిగా మురికిగా మారినా గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు అసలు పట్టించుకోలేదని గ్రామస్థులు మండిపడుతున్నారు.పశువుల ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామ యువత ఆగ్రహం వ్యక్తం చేసింది. చివరికి కర్ణంగూడ గ్రామానికి చెందిన యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ట్యాంక్‌లోని చెత్తను తొలగించి, మురుగు నీటిని బయటకు తీసి పూర్తిగా శుభ్రపరిచారు. ‘ఎన్నిసార్లు చెప్పినా స్పందన లేదని.. ప్రజల సమస్యలపై దృష్టి పెట్టని ప్రజాప్రతినిధులు ఎందుకు” అంటూ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఇకపై ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామ యువత డిమాండ్ చేస్తున్నారు.

